గోలకొండ పత్రిక

102973

ప్రతి సోమ, గురువారములందు వెలువడు ఆంధ్ర జాతీయ పత్రిక

సంపుటము ... హైదరాబాదు దక్కను ... తారణ సం. ఆషాఢ శు. ౬ [...] సోమవారము ● సంచిక ౧౫

ఆసాంలో జపానువారి ఎత్తులన్నీ చిత్తైనవి

ఇంఫాల్ పైన ఆశ లేదు

కోహిమా జూన్ ౨౨

ఇంఫాల్ ఆక్రమణ విఫలమైనందువల్లనూ, ఇంఫాల్ రోడ్డు పూర్తిగా శత్రురహితమైనందువల్లనూ, అస్సాము జయించవలెనను జపానువారి ఆశలన్నియు అడుగంటినవి. మూడు డివిజనుల సేనలను తీసికొని మాత్రమే ప్రపంచములోకెల్ల దుర్గమమైన త్రోవ గుండా వచ్చి యిండియాను స్వాధీనం చేసుకొనుటకు ప్రయత్నం చేశారు జపానువారు. ... ఎత్తులన్నీ ఎప్పుడూ యిట్లాగే యుంటుంటవి. వాండ్లు నాల్గు విధముల తమ దాడిని జేయవలెనని పెట్టి ఒకటి ఇంఫాల్‌ను పట్టుకొనుటకు, రెండవది దిమాపూర్ రైలు జంక్షన్ పట్టుకొని ఉత్తర బర్మాయందున్న జనరల్ స్టిల్‌వెల్ సేనలకు సప్లయిలు అందకుండా జేయుట, మూడవది, అస్సాంనందలి తేయాకు తోటలను వశపరచుకొనుట — ... బ్రహ్మపుత్రానదికి తూర్పుగా యున్న ప్రదేశమును వశపరచుకొని బర్మా యుద్ధరంగమునకును అటు చెంగ్‌కింగ్‌కును సంబంధము ఏర్పరచుకొనుట ఇవంతా ... కార్యక్రమములోని మొదటి అంశాన్ని పూర్తి చేసే ప్రయత్నాలల్లోనే మూడు మాసాలు గడచిపోయింది ... తిరువాత మార్చి నెలలో యింఫాల్ మీద దిగ్బంధన చేసేదానికి ఎటునుండి గూడ సప్లయి రాకుండా చూడ్చి చేయవలెనని తలచియుండిరి.

ఇంతలోనే అరకాన్ రంగము నుండి ఐదవ యిండియన్ దళమువారు వచ్చి ఇంఫాల్ సంరక్షణకు వారికి ఆశా భంగము కలిగించినారు ... ఇంఫాల్ నందున్న ... జపాను వాండ్లను దొరికినవారిని దొరికినట్లు గాయపెట్టుచున్నారు.

కోహిమా యింఫాల్ రోడ్డుననున్న జపానువారు మిత్రమండలివారి దళము ... తర పాటుతో ఆహార పదార్థములు ... వదలి పెట్టి పారిపోయినారని ... ఉత్తర బర్మాయందలి మిత్రసైన్యాలు ... ముఖ్యప్రదేశాన్ని పట్టుకొన్నారు — యిది మిట్కినాకు ... మైళ్లు ఉత్తరముగా యున్నది —

తాజా వార్తలనుబట్టి యుద్ధరంగములో కోహిమా — యింఫాల్ రోడ్డుపై శత్రువు లేమాత్రము లేకుండా చేయబడినది — బిషన్‌పూరు ప్రాంతములో జపానువారు ... రోడ్డును ... ఆచ్చట ప్రతిఘటన ... శత్రువుకు ... చేసినవి. ... చైనా సేనలు, చిండిట్ దళములు చాలా చురుకుగా పనిచేయుచుండిరి — చైనాదళములు ... ఒక జపాను దళము ... రెండు ... జపాను సైనికులు పోరాటములో మరణించిరి —

జపానువారు కోహిమా ఇంఫాల్ రోడ్డుపై మరియొక పర్యాయము ... ప్రయత్నము చేయుచున్నట్లు ఇంఫాల్ మైదానమునకు దక్షిణమునుండి దాడి జేయవలయుననియు ... రోడ్డును పట్టుకొని ... ప్రయత్నములు జేయుచున్నట్లు కనుబడుచున్నది — చనిపోయియున్న తమ సైన్యములన్నిటిని ఒక చోటికి చేర్చుకొనుచున్నారు.

అండమానులపై దాడి

బుధవారము ... మిత్రమండలివారి ... దళములు ... దండయాత్రి ... పోర్టుబ్లయిర్‌పై దాడిజరిగినది ... నాటకునూ ... చాలా నష్టము కలిగినది ... విమాన ... మనదొక్క టి నష్టమైనది ... నిశ్శేష్టులైనట్లు కనబడుచున్నది ...


(శ్రీ) రామకృష్ణ

ప్రకృతి చికిత్సాలయము

మునులతోట. రేపల్లె తాలూకా గుంటూరుజిల్లా.

యిచట ఔషధములు అపరేషన్లు, యింజక్షన్లతో నిమిత్తము లేకుండ యోగవ్యాయామ, వివిధ ప్రకృతి చికిత్సా విధానములచే కుష్ఠు, బొల్లి, ఉబ్బసము, క్షయ, మూర్ఛలు, పిచ్చి, నపుంసకత్వము, వంధ్యత్వము, మరియు సుఖవ్యాధులు మొదలగు మానవులకు సంక్రమించు సమస్త శారీరక, మానసిక రుగ్మతలు నివారింపబడును. మరియు స్థూలదేహులు సన్ననివారుగను, దుర్బలశరీరులు బలిష్ఠులుగను, ... సౌందర్యవంతులుగను చేయబడుదురు. సుఖప్రసవమును గోరు గర్భవతులు ప్రసవించుటకు 2-3 మాసములుముందుగా చికిత్సాలయమునకు చేరుకొనవలెను.

వివరములు గోరువారు 0-6-0 పోస్టుబిళ్లలు పంపిన "ప్రకృతి వైద్యము" గ్రంథము పంపబడును.



మ. ఘ. వ. శ్రీ నిజాం ప్రభువర్యులు

శ్రీవారి షష్టిపూర్తి ఉత్సవము హైదరాబాదు రాష్ట్రీయులు మహావైభవముతో జరిపిరి

హైద్రాబాదు రేడియో తెలుగు కార్యక్రమము

మంగళవారం, ౨౭ అమర్దాదు ౧౩౫౩ ఫ. సాయంత్రం ౫ నుండి ౫-౩, వరకు

సితార్ — నిజయవిద్యానందు

యీనాడు అధునిక రచన ... (ప్రసంగం) శ్రీ ... గారు

ఫీచరు — (ఎలెక్ట్రికల్ రికార్డు)

సంగీతం — రికార్డులు

శనివారం ౨౯ అమర్దాదు ౧౩౫౩ ఫ సాయంత్రం ౫ నుండి ౫-౩౦ వరకు

శాస్త్ర గానం

కథానిక — శ్రీమతి లలిత, శ్రీమతి పద్మ

తెలుగు సంగీతం

మంగళవారం, ... అమర్దాదు ౧౩౫౩ ఫ సాయంత్రం ౫ నుండి ౫-౩౦ వరకు

'కృతిసమర్పణం' — ఏకాంకిక ప్రదర్శనం ఏకాంకిక రచయిత - శ్రీ. అడవి బాపిరాజు గారు

మృగశిర ప్రారంభించినది మొదలు నల్లగొండ జిల్లాలో ఒకవ్యక్తి వర్షము కురిసినది కాని విత్తనము చల్లునంతటి ఉపయోగకారిగాలేదు. ఎండ వేసవి కాలమువలె తీక్షణముగానున్నది. కంట్రోలు ధాన్యము పేదవారికి సరిగా అందుటలేదు గ్రామ ప్రజలు తహతహలాడుచున్నారు, వర్షమునకై నిరీక్షిస్తున్నారు.

తుంగభద్ర జలవిభాగం

పై వివాద పరిష్కారమును హైద్రాబాదు ప్రభుత్వముతో చేసుకొనుటకుగాను హైద్రాబాదుకు ౨౩ తారీఖున మద్రాసునుండి శ్రీ ... రామమూర్తిగారు వచ్చిరి. రాజా ధరంకరంగారున్నూ ... నవాబు ... గారున్నూ వారికి స్వాగతమిచ్చిరి, రామమూర్తిగారు ప్రభుత్వాతిథిగా సర్కారీ బంగళాలో దిగినారు.

చర్చిల్ రూజ్వెల్టుల పొరపు

హాంకాంగ్‌ను చైనాకు యిచ్చివేయుట మొదలైన విషయాలపై చర్చిల్ రూజ్వెల్టులకు అభిప్రాయభేదాలు వచ్చినందున, చర్చిల్‌గారితో కలిసి పని చేయ్యడం రూజ్వెల్టుగారికి కష్టముగా యున్నదని 'అమెరికన్ మెర్కురీ' అనే పత్రికలో ద్రూపియర్సన్ గారు వ్రాశారు.

ఇస్లాంమతబోధకుల విభేదాలు

మ.ఘ.వ నిజాంగారిట్లు వ్రాసినారు

పైవారిలో రెండు పార్టీలైనవి సంఘర్షణాలు జరుగుచున్నవని వినవచ్చినది-అదికూడను వీరుమత విషయాల హద్దులోనే యుండవలెను, రాజకీయాలు అనవసరం రాజకీయాలమత సమస్యలందు నప్పుడువీరు ... కలగజేసుకోవలెను, ఏవిధంగా "నాడీ పాలిటిక్సు"కు గౌరవమున్నదో ఆదేవిధంగా "ఎక్లీసి యాస్టికల్ బాడీ"కిన్ని గౌరవమున్నది,

ముఖ్యముగా ఇస్లామిక్ యోగములలో ఇదిఒక సాధారణ సంఘటన ఆంగమైయున్నది.

ప్రభువరేణ్యుల జన్మదినోత్సవ సభ

హైదరాబాదు జూన్ ౨౮

మహా ఘనత వహించిన శ్రీ నిజాం ప్రభువరేణ్యుల అరవదియవ జన్మదిన సందర్భంలో, శ్రీవారి యెడల తమకుగల భక్తి పూర్వక ప్రేమాభిమానాలను తెల్పడంకే నిమిత్తం హైదరాబాదు నగర వాస్తవ్యులు ... ఉదయం బాగయాం లోని పురమందిరంలో బహిరంగసభ జరిపారు.

ఘ. వ. ఛతారీ నవాబ్ సాహెబ్‌గారు అధ్యక్షత వహించారు పురమందిరం నగరముందలి అన్ని వర్గముల ప్రేక్షక సమూహంతో క్రిక్కిరిసి పోయింది

అధ్యక్షులవారు తెనుగు ఉపన్యాసములో అరవ ముదు అయ్యంగార్ అన్నట్లు మ ఘ-వ- శ్రీ ప్రభువరేణ్యులు నిరాడంబరజీవి అనీ, ఇటువంటి ప్రభువులు అరుదనీ, ప్రభువు వారు సర్వకాల సర్వావస్థలయందూ తమ ప్రజల యోగక్షేమాలనే వాంఛిస్తూ వుంటారనీ, అట్టివారి జన్మదినోత్సవాన్ని జరపడంలో గల సామంజస్యాన్ని కూడ విస్తరించవక్కర్లేదని సెలవిచ్చారు

వారు ఇంకా ఇట్లా అన్నారు: ప్రస్తుత ప్రభువువారి పరిపాలనలో రాష్ట్రంలోని ప్రజలు సర్వ పరిధులలోను, ప్రధానంగా విద్యావిషయంలో సమాధిక ప్రగతి నందారు. రాష్ట్రీయ ... అంతా ... తత్ప్రజల సౌభాగ్యాభివృద్ధి సెలవు చేయబడుతున్నది.

ప్రభువుల ఈ అరవదియవ జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకొని అధిక లాభాల పన్ను ద్వారా వచ్చే రాబడిలో ఒక ... రూపాయలను, పేదలకు బట్టలు ... నిమిత్తం ఖర్చు పెట్టుటకు ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ, అందుకు, ఆ మొత్తం మంజూరు చేయబడగలదని తమ ఉద్దేశమనీ ఛతారీనవాబ్ సాహెబ్‌గారు అన్నారు.

వీరి ఉపన్యాసానికి పూర్వం మ- ఘ- వ- ప్రభువరేణ్యులకు విధేయతను తెలియచేసే తీర్మానాన్ని, అందరూ నిలబడి ఆమోదించారు, రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధినీ, రాష్ట్రంలో వివిధ జాతులకు మధ్యన ... సాగుతున్న సామరస్యాన్నీ కీర్తిస్తూ పలువురు ప్రసంగించారు,

పండిత రామారావు ప్రసంగిస్తూ ప్రభువుల ఫర్మానాలన్నిటినీ ... బహదూర్ ఖాన్ ఒక పుస్తకరూపాన ప్రకటిస్తే రాష్ట్ర ప్రజలకే కాక ఇతరాష్ట్రాలవారికి కూడా చాలా ప్రయోజనంగా వుంటుందన్నారు,

ప్రార్థనతో సభ జయప్రదంగా ముగిసింది

[గతమాసములో ... బహద్దరుఖాను గారు ... ప్రభుత్వమువారు మంత్రిత్వము ... ఆర్జించిరని ... పదవు ... ఒప్పుకోనని నిరాకరించిరనియు ... అంతటి ... అని మ ఘ. వ. నిజాంగారు వ్రాసియుండిరి.

గో. వ.]

ఆంధ్రవిద్యాలయము (మిడిల్‌స్కూలు),

స్థలము: బి. ౭౯౫ కట్టెలమండి సందు. లాల్జీ మేఘ్జీ కట్టెల దుకాణం ప్రక్కలో సందు. రెండంతస్తుల భవనం చాలా విశాలమైన బంగ్లాలో ౧ అమర్దాదు ౧౩౫౩ నుండి స్కూలు ప్రారంభమైనది. తెనుగు పిల్లల కిది చాలా మంచి అవకాశము వెంటనే. ఆలస్యము చేయకుండా ఈ స్కూలులో చేరవలెను.

౧౦ సంవత్సరములకుపైగా ఉత్తమాధ్యాపకులని పేరుపొందిన ఒక ఆంధ్ర బి. ఏ., బి. ఇ. డి. గారిని ప్రధానోపాధ్యాయునుగా నియమింపనైనది. విద్యార్థుల ఆరోగ్యం, ఆచరణ, విద్యాభివృద్ధిని గురించి జనకులకు వెంటవెంట తెలుపబడును.

గోలకొండ పత్రిక

తారణ సంll ఆషాఢ శు॥ ౭ సోమవారము

మన ప్రభువుగారి జన్మదినం

మ. ఘ. వ. సప్తమ ఆసఫ్‌జా నిజాం ప్రభువులుంగారు ఆదర్శప్రభువులని చరిత్ర ప్రఖ్యాతులైనారు. మొన్న శుక్రవారమునాడు శ్రీవారి ౬౦వ జన్మదినోత్సవము జరిగెను. ఆ సందర్భములో హిజ్ ఎక్సలెన్సీ మహా ప్రధాని శేఖరులగు ఛత్తారీ నవాబు సాహెబుగారు రేడియోలో మాట్లాడిన విషయాలు వేరుగా ప్రకటించినది పాఠకులు గమనింపగలరు. మహాప్రధానిగారి వాక్యాలతోపాటు రాష్ట్ర ప్రజలంతా అభిమానముతో అని అంటున్నారు. మ. ఘ. వ. నిజాం గారు గొప్ప ప్రజ్ఞానిధులు. ఫార్సీలో గొప్ప పండితులు, ఉర్దూలో గొప్ప కవులు. ఉస్తాద్ జలీలువంటివారు శ్రీవారి ఫార్సీరచనలను, వచనములను, కీర్తనలను, ద్విపదలను, పాటలను చూచుకొని అవి అద్వితీయమైనవని ఎల్లప్పుడును మెచ్చుకొనుచుండినది ఉర్దూ పత్రికాపాఠకులకు విదితమే. శ్రీవారు రెండు దినాల కొకమారైనను స్థానిక పత్రికలందు రెండింటిలో వ్రాయుచుందురు. అందు నీతి, రాజకీయము, మతము, ఆజ్ఞలు, అభిప్రాయాలు ఎన్ని యో తెలియుచుండుటను చూచిన, వారి విజ్ఞాన వైదుష్య వైశాల్యము కొంత మేరకు గ్రహించినట్లని విస్పష్టమేకదా. శ్రీవారి పరిపాలనలో ప్రజలు సుఖముగా నున్నారు. ఈ కష్టకాలములో ఆది అనావృష్టి విషయము...

శ్రీవారి రాజ్యకాలములో నిర్మాణాలు అపారముగా జరిగినవి. ప్రజల వృద్ధికొనసాగుటకు కార్యాలపై వ్యయాలధికమయినవి. ముందింకను గొప్ప గొప్ప మార్పులు చేయుటకై ప్రణాళికలు వేయబడుచున్నవి.

హిందువుల ఆచారాను సారము ఇది శ్రీ ప్రభువుగారి షష్టిపూర్తి సంవత్సరము. షష్టిపూర్తినాడు పూర్వము ముసల్మాను ప్రభువులుకూడ ఉత్సవములు చేసి తమ తులాభారముకూడా చేయించి దాన ధర్మాలు చేసియుండిరి. మనకాలమందును ఆగాఖానుగారి తులాభార మహోత్సవము జరిగియుండెను.

శ్రీవారియెడ రాష్ట్ర ప్రజలందరున్నూ మతము, జాతి, కులము అను భేదము లేకుండా తమ అచంచలభక్తిని వెల్లడించుచున్నారు. ప్రతి సభలోను శ్రీవారిని స్మరించి తమ రాజభక్తిని వెల్లడించుకొనుచున్నారు.

ప్రభుత్వమునుగూర్చి పలువురు అవసరమైనప్పుడు విమర్శించుచుందురు. కాని ప్రభువుగారి విషయములో మాత్రము యెవ్వరికిన్ని అభిప్రాయభేదము లేదు. మన ప్రభువుగారి ప్రతిజన్మదినం ప్రజలకుత్సవహేతువనుటలో సందేహము లేదు.

శ్రీ మ. ఘ. వ. నిజాంగారికి దీర్ఘాయుష్యమును కోరుచున్నాము. శ్రీవారి పరిపాలనములో ప్రజలు ఇతోధికముగా సుఖులై యుందురుగాక.

౧౫౦౦ రూ॥ మోసం

నాగరికరూపముల కోమటియొకడు బంగారు కొనుటకై హైదరాబాదు నగరానికి ౧౫ అనుగ్రామమునుండి వచ్చెను. పిస్తాహౌసుబజారులోకి ఇద్దరు గుండాలు అతనివద్ద కున్న మాటలు కనిపెట్టి ఒకడు సైకిల్‌తో అతనికి టక్కరిచ్చెను. అతడు ప్రక్కనున్న చేతిలో కాలుపెట్టి బట్టలకు కూడా తేట అంటెను. క్షమించకోరని సైకిల్ వాడు, అయ్యోపాపం ఇక్కడనే నల్లానుండి కడుగుకుందురాండని మరొకడు అరిచేరముతో అతన్ని తీసుకొనిపోయిరి, నల్లావద్ద అతిక్కడ కోమటి మాటను వంచి కడుగుకొనుచున్నప్పుడు ఆ యిద్దరు గుండాలు మూటతో పారిపోయిరి. అందు ౧౫౦౦ రూ॥ ఉండెనట. దొంగలజాడ తెలియదు. కోమటి యేడుస్తూ పోయినాడు.

వంట సేవకులు కావలెయును

చాయ, రొట్టెలు చేయుట, అన్నము కూరలు వంటలు నేర్చినవారు, రెడ్డిహాస్టలునకు ౧౦ రూ॥ వంటసేవకులు కావలెయును. ఉచితముగ అన్నం పెట్టి గదియిచ్చి యీయబడును. ఈ ప్రకటనను జూచినవారు తమకు తెలిసిన వంటసేవకుని వెంటనే హైదరాబాదులోని రెడ్డిహాస్టలుకు పంపగలరు.

ఇట్లు
కార్యదర్శి, రెడ్డిహాస్టలు.

కాలమానము

(స్వ. వి) సిరిసిల్ల ౧౬-౬-౪౩ ఫ

ఎండలు తీవ్రముగా మృగశిరకార్తె గడచింది ఒక చినుకుకూడ లేదు. రైతులు భీతిల్లుచున్నారు. పశువులకు ఘోరమైన మేతకరువు.

సిరిసిల్ల సమీపమునుండి మానేరునది ప్రవహించును. సిరిసిల్ల గ్రామపాలా ఏటికాలువగలదు. గ్రామస్థులందరు ఆ కాలువచుట్టు మలమూత్ర విసర్జనం చేసి కడుగుకొనుగాక స్నానము చేతురు బట్టలు ఉతుకుదురు. త్రాగుటకు నీళ్లు తీసుకపోవుచుందురు. ప్రస్తుతము...

ఆ నూ బంధి

టప్పా సౌకర్యము

ధాన్య సంగ్రహణము

ఆయుర్వేద విజ్ఞాన సమితి శాఖ గద్వాల

రాజోలి, అయిజ గ్రామములందు సమితిశాఖా ప్రారంభోత్సవములు ౧౩-౬-౪౪, ౧౬-౬-౪౪ తేదీలందు జరుపబడెను.

రాజోలి గ్రామమునందు ప్రథమమున ౧౩-౬-౪౪ నాడు యోగవిజ్ఞాన సమితిశాఖా ప్రారంభోత్సవము జరుపబడెను. ప్రారంభోత్సవము శ్రీయుత నరసారెడ్డిగారు జరిపిరి. నాటి సమావేశమునకు శ్రీ టి నాగప్పగారు అధ్యక్షత వహించిరి. బాలా మంత్రప్రముఖులు విచ్చేసిరి. నాటి సమావేశమునకు షుమారు ౫౦౦ కంటెను జనులువచ్చిరి.

అధ్యక్షులు తొలిపలుకునను గ్రామస్థ యువకులు ... పాటలు పాడిరి. గ్రంథాలయోద్యమాన్ని గూర్చి శ్రీయుత గొట్టిముక్కల కృష్ణమూర్తిగారు ఉపన్యసించిరి.

పిదప నరసారెడ్డిగారు గ్రామ పునరుద్ధరణ గురించి ఉపన్యసించిరి.

...

కొమ్ముదంతం పనులు సర్కారువారు నేర్పిస్తారు

మ.ఘ.వ. నిజాం ప్రభుత్వ వృత్తి విద్యాశాఖవారి ద్వారా కొంత మందికి ... అందరికి తెలియ వచ్చును. పురాతన ... కళాసౌధ ... చరిత్రను ...

హైద్రాబాదు రాష్ట్రము ఇదివరలో కొమ్ము పరిశ్రమకు పేరుగాంచినది. ... మన రాష్ట్రము ... పరిశ్రమల వృద్ధి చేయుటకై ప్రభుత్వము వారు వృత్తి విద్యాకేంద్ర పాఠశాల ... ఒక ప్రణాళికను తయారు చేసి ప్రభుత్వ అంగీకారము కొరకుపంపి యున్నారు. ... కొమ్ము, దంతము పనులు నేర్పబడును ...

"దేవుడు వరమిచ్చినా..."

ఇట్లు
ఆర్గనైజింగ్ కార్యదర్శి,
హరిజన సేవాసంఘం ఖమ్మం

బాలికల ఉన్నత పాఠశాల నారాయణగూడెము

మాదిరెడ్డి - హనుమంతరావు, ప్రిన్సిపాలు.

౧౧వ ఆంధ్రదేశ గ్రంథాలయమహాసభ ఆహ్వానసంఘ సమావేశం

సింగరేణి కాలరీస్ ౨౨-౬-౪౪

మహిళా కళాభవనము

కార్యదర్శి
మహిళా కళా భవనము ...
హైద్రాబాదు దక్కన్

...

కల్తీపంటల శాసనంపై మొర

(స్వ. వి.) సిరిసిల్ల ౧౨-౬-౪౩

నేటి సాయంకాలము ఆంధ్రమహాసభ సిరిసిల్లతాలూకా సంఘ సమావేశము శ్రీకొండి పేంట భూమయ్య గారి వద్దను తాలూకా సంఘాధ్యక్షుల భవనమందు వెళ్ళ. తీర్మానములు అంగీకరించబడినవి. అందులో (౩,౪,౬) తీర్మానములు ప్రకటనార్థము పత్రికలకు పంపబడినవి. తాలూకాలోని వివిధ గ్రామాల నుండి వెళ్ళి.. సభ్యులు ఈ వేశములో పాల్గొనిరి.

౩వ తీర్మానము: నేటికిని సంవత్సరముల నుండి చేరు బావుల భూముల పన్నులో రెండు భాగములు మాఫీ ఇచ్చుచుండిరి. కాని ఈ సంవత్సరమునిరి సిల్లతాలూకాలో చేరుబావుల భూములకు పారకంభూములకు సమీపముగా వున్నవని సాకు కల్పించి ఆయా కట్టులలో శనిభావులను కూడ ఆయా కట్టులలో యున్నవని నిరాధారమైన నరూపణ గావించి ఈ సంవత్సరము పూర్తి పన్ను తీసుకొనుటయే గాక గతించిన సంవత్సరముల పన్ను కూడ వసూలు చేయుటకు ప్రయత్నించు చున్నారు. ఇందు వల్ల రైతులకు అన్యాయముగా అత్యధిక నష్టము కలిగి [illegible] ప్రభుత్వము వారు [illegible] ఈ సభ వారు ప్రభుత్వము వారిని కోరుచున్నారు.

౪వ తీర్మానము: ప్రస్తుతము వార్తాపత్రికలలో ప్రభుత్వము వారిచే ప్రకటింపబడిన కొన్ని ప్రకటనలలో పునాస ప్రతి ఎనిమిది వరుసలలో మూడు వరుసలు జొన్నలు లేక ఇతర తిండిధాన్యములను వేయవలెనని, రబీ పంటలో ఆ వరుసల తరువాత (౩) వరుసలు తిండిధాన్యముల సేద్యము చేయవలెనని ఆదేశించుచున్నారు. ఇట్టి ఆజ్ఞలు ఈ ప్రదేశపు వ్యవసాయ పద్ధతికి పూర్తిగా విరుద్ధమైనవి. పైనిబంధనలు ప్రభుత్వ పూర్వకముగా నెరవేర్చుటకు ప్రయత్నించినను సాధ్యకారి కాజాలవు. ఏమనగా ఈ ప్రాంతమున ఇతర ధాన్యములు పండని భూములలో మాత్రమే వేరుసెనగ సేద్యము జరుగుచున్నది. వేరుసెనగ నాగలితో మన్ను కాలువ తీయుటకు ఆ సమయములో ఇతర తిండిధాన్యపు పైరులు పెరిగి నిలచియుండును. ఇందువల్లను ధాన్యపు పైరులు వృథాయై పోవును. ... సమయములో కూడ (౧౦) వరుసలకు ఒకపనిముట్టు నాడుటయు, అటుతరువాత (౩) వరుస లకు ఒక పనిముట్టు నాడుటయు రైతుకు అసాధ్యము కాదు. ఈ కారణమున కల్తీ వరుసలు ... గించి వేరుసెనగ వేయు భూములలో ... భాగములు వేయవలెనని పరిమితులు ... లతిను ధాన్యపు ... ఆచరణ యోగ్యమగును.

... పునాస పంటలో తిండిధాన్యపు వినుములు వేయుటకూడ ఆచరణ యోగ్యము కానేరదు. ఏలయనగా పైన చూపించిన పనిముట్లు సర్బంధమెకాక ప్రతి చేయు కాలము మరియు ... ధాన్యములు వేయు కాలము భిన్నభిన్నములుగా ...

వైగాపైన పెరుగుచుండగా దున్నినచో తిండిధాన్యము ఫలించదు దున్ననిచో ప్రతికష్టమగును. గాన వరుసల కల్తీతో ల గించి ప్రతి చేయు ప్రతిభూమిలో (౩) భాగము ... భాగములు తిండిధాన్యముల సేద్యము చేయుటకై నియమించవలెను.

౩. ... ప్రతికి ఇతర ఆహారముల సేద్యమునకు వ్యత్యాసము ... రబ్బీ పంట వేయు ప్రతిభూమిలో రెండు భాగముల ప్రతి వేసి ... ఒకభాగము ... తిండిధాన్యముల సేద్యము చేయునట్లు ... ఈ సభ వారు ప్రభుత్వము వారిని కోరుచున్నారు.

౬వ తీర్మానము, వ్యవసాయ ప్రకటనలో ... నూ రానున్నదని ఈ సభ ... గుర్తించినారు. అందువల్ల ఈ క్రింది విషయముల ప్రభుత్వ సన్నిధిలో నివేదించి ఈ దేశపు స్థితిని అనుసరించి ఆచరణ యోగ్యమైన ... చేయుటకై ఈ సభ వారు విన్నవించుచున్నారు.

(౧) ఒక సంవత్సరమునకు వ్యాపార సస్యము సేద్యము కానిది (సాగు ...) అట్టి భూమిలో ఆహారధాన్యము ... వేయు ... డను. పై ... ఒకే భూమిలో వరుసగా ఆహారపు ధాన్యపు విత్తనములు వేసినచో మొక్కల ... వృద్ధి కాజాలదని ఎరిగియుండు వ్యవసాయ ... గుర్తెరిగిన వారికి సువిదితమే గాన ఆహారధాన్యములు పండించవలెనను నట్టి భూమిలో ఒక సంవత్సరము ... ఆహారేతర ధాన్యమును సేద్యము చేయుట అత్యవసరము.

ఈ ప్రాంతము ఇరుకుమించు అధిక ... భూములలో నిండియున్నది. ఇట్టి భూములు నిస్సారములని ఎల్లరకు తెలిసిన విషయము. ఈ భూములు ప్రతి సంవత్సరము ... సేద్యము చేసినచో మొక్క భూమియందు అటి తరువాత ... సేద్యము చేయుట అత్యవసరము.

(౩) పశువులు వ్యవసాయము క్రమముగా సాగుటకై బహుబలము అత్యవసరము. ఇట్లు పశువులు జీవించుటకై ... ముఖ్యావసరము ... ఈ ప్రాంతములోని పశుసంపదకు పరిపోవు

ఈ కారణము వల్లనే ఈ ప్రాంతములో అనాది నుండి పశువులు ... పవిత్రమైన ... ఇది లేనియెడల వ్యవసాయము ... సన్నగిల్లుచున్నది ... పశువుల మేతకై ... కంచలపై శాసన బాధ్యత వర్తించకుండ ఉండవలెను ... ఇట్టి శాసనము సేద్యము ... పశుసంపదకు తీవ్రనష్టము కలిగి వ్యవసాయము ... దుస్తరమగును కావున రైతుల క్షేమము ... ఈ సభ ప్రభుత్వము వారికి విన్నవించుచున్నది

తాలూకాసంఘ సమావేశము

భువనగిరి [illegible]

గోలకొండ పత్రిక సంపాదకులకు,

ఆర్యా వందనములు,

[illegible] తేది సుభ్యాన్ నము భువనగిరి తాలూకాసంఘ కార్యాలయమందు ఆంధ్రమహాసభ భువనగిరితాలూకా కార్యకర్తల సమావేశము గావింపబడినది. [illegible] ఆంధ్రమహాసభలో అంగీకరింపబడిన తీర్మానములను గూర్చి విపులముగ చెప్పబడెను.

[illegible] సాయంకాలము భువనగిరి తాలూకా కమిటీ సమావేశమై [illegible] తాలూకా కమిటీ బడ్జెటును అంగీకరించెను, శ్రీ [illegible] శ్రీ సాధునేని ధర్మయ్యగారిని భువనగిరి పట్టణమునకు శ్రీ [illegible] రెడ్డిగారిని [illegible] తాలూకా కమిటీకి నిర్ణయించబడినారు. భువనగిరి తాలూకాయందు [illegible] తాలూకాసంఘ అధ్యక్షులగు శ్రీ [illegible] రెడ్డిగారు కోరబడినారు. [illegible] రైతులనుండి ధాన్యము [illegible] అన్యాయాలు జరుగకుండునట్లు చూచుటకు [illegible] చేయుటకు తీర్మానము గావింపబడినది.

సమావేశాలు

కొలనుపాకయందు 8 వ జూలై తేది శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతన [illegible] నల్లగొండజిల్లా తాలూకావారికు దరఖాస్తు పంపుకొనబడినది, సూర్యాపేట, [illegible] రెడ్డి గూడెము [illegible] జరుపనిశ్చయింపబడినది. భువనగిరిలో శ్రీ లక్ష్మీనారసింహారెడ్డిగారి అధ్యక్షతలో [illegible] జరుపుటకు దరఖాస్తు పంపబడినది.

జాగీరు ఉపసంఘ పర్యటన

శ్రీ ఆరుట్ల లక్ష్మీనారసింహారెడ్డి శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి [illegible] మహాసభచే నియమింపబడిన జాగీరుఉపసంఘ సభ్యులు, శ్రీ సాధునేనిధర్మయ్య భువనగిరి తాలూకాలోని [illegible] జాగీరుగ్రామమునకు జాగీరుదారుగారిచే గావింపబడు దౌర్జన్యములను విచారించుటకు గ్రామస్థుల [illegible] స్థాయిసంఘమునకు రిపోర్టుపంపుకొనిరి. రిపోర్టు యందు ఈక్రిందివిషయాలు తెల్పుకొనబడినవి.

1. [illegible] జాగీరుదారుగారు యింతవరకు [illegible] బందోబస్తు గావించెదనని రైతులకుచెప్పి [illegible]

2. సంవత్సరమునకు మాలగుజారీ అబ్కారీ పన్నులు మొత్తము (౭౫౦౦౦) వేలు జాగీరుదారునికి రైతులుచెల్లించిన జాగీరు [illegible] వైద్య పారిశుద్ధ్యత మొదలగు [illegible] ఏమియు ఖర్చు పెట్టలేదు. [illegible] రైతులుఖజానాలోనుండు భూములనుండి నజరానాలు యివ్వనిరైతులనులో [illegible] నజరానాయిచ్చిన [illegible] యివ్వబడుచున్నవి.

3. [illegible] జాగీరుదారుచే [illegible] వేల రూపాయీలు [illegible]

4. గ్రామమందు [illegible]

5. [illegible]

ఆంధ్రమహాసభ జాగీరుదారసంఘ [illegible]

ఆరుట్ల రామచంద్రారెడ్డి

[illegible]

ఇ [illegible] ఫా [illegible] టో [illegible] తే

రాజోద్యమంలో [illegible]

ఆరోగ్యకర [illegible]

గాంధి వైస్రాయుల

ఉత్తర ప్రత్యుత్తరములు

(గతసంచిక తరువాయి) [illegible]

[illegible]

...చున్నది. ఈ లేఖ వానిలోని కొన్నింటిని [illegible] త్రోవచేయు గాక.

రెండవపుట, మధ్యభాగములో హైందవ ప్రజల యోగక్షేమముల నగూర్చి ప్రస్తావించియున్నారు. కొందరు రాజప్రతినిధులు ప్రసంగములలో హిందూదేశీయులను హిందూస్థానములోని ప్రజలని చెప్పుటకు [illegible] చూచియున్నాము. ఈ రెండు భావములు ఏకార్థము కలిగియున్నా?

[illegible] ముందుకుపోయి భారతీయుల స్వాతంత్ర్యమును గురించిన వారి అభిప్రాయములు చదివితిని. దానిని విమర్శించకుండా, దానియర్థమును మాత్రము వివరించెదను. [illegible]

"బ్రిటిషువారమగు మేము, భారతదేశములో మా రాజ్యమును, మా అధికారమును స్థిరపరచుకొనుటకై సృష్టించి తయారుచేసి ఉంచుకొన్న భారతీయ సైనికుని అండగా యుండెదము. అనుభవమును బట్టి, మేము ఇతరదేశములతో చేయు యుద్ధములయందు వీరు మాకు బాగా సహాయము చేయగలరని నమ్మకమున్నది. [illegible] మా అధికారమును [illegible]"

[illegible]

(ఇంకా ఉంది)

శ్రీ ప్రభువుగారి జన్మదినోత్సవమున

ప్రధానామాత్యుల ప్రసంగం

భగవంతుని దయవల్ల జాతి మత వివక్షతలులేక సంతోషముగ గడు పుటకై సంవత్సరమునుండి వేచి యున్న శుభదినము - మ. ఘ. వ. నిజాం ప్రభువువారి జన్మదినము రానే వచ్చినది. సర్వశక్తివంతుడైన ఆ పరమేశ్వరుడు వారి పరిపాలన నిట్లే బహుకాలమువరకు ప్రకాశవంతముగా జేయుచు, మనకు మన ప్రభువుయందు గల భక్తి విధేయతలను ద్విగుణీకృతము జేయు గాక.

మన మెట్లయితే జాతి మత వివక్షతలు లేకుండా ఈ రోజు నొక మహాపర్వదినముగా భావించుచున్నామో అదేవిధముగా మన నాయకులును, మార్గదర్శియు నగు ప్రభువువారుగూడ తమ ప్రజలందరియెడ సమాన కరుణాహృదయులై యున్నారు. ప్రభువువారి సాన్నిధ్యమున కొద్దిమంది అదృష్టవంతులకు మాత్రమే, శ్రీవారికి తమ ప్రజలయెడ ఎంత ప్రేమయున్నది, వారి క్షేమాభివృద్ధులకై వారెంత ప్రయత్నించునది తెలిసియున్నది. నేడు యీ పవిత్రసమయమున యితర ప్రదేశములయందలి పరిస్థితు లెట్లున్నను, మన ప్రభువువారి యెడలను రాష్ట్రప్రజలు నిశ్చలమైన విధేయత గల్గి యుందురని తెలుపుచున్నాను. ఈ ప్రపంచ యుద్ధమున అనేక రంగములలో యుద్ధములందు పాల్గొనుచు తమ ధైర్యసాహసములను ప్రకటించుచున్న మన రాష్ట్రవీరులందు, వారి కుటుంబములనూ నా యీ విజ్ఞప్తియందు చేరియున్నారు.

ఐదు సంవత్సరములనుండి యున్న యీ యుద్ధము, యథార్థముగా యుద్ధములో పాల్గొన్న దేశములకు నాశము గల్గించుటయేగాక ప్రపంచమందలి ప్రతిదేశమును కష్టముల పాలొనర్చినది. ఈ యుద్ధముయొక్క అంతిమ దినము సమీపించుచున్నందుకు భగవంతునికి కృతజ్ఞతలు. భగవంతుని దయవల్ల త్వరలోనే మిత్రమండలి సేనలకు విజయము చేకూరి ప్రపంచమునకు శాంతి భద్రతలు చేకూరగలవు. అప్పుడు మనము దయామయులైన మన ప్రభువువారి పాలనలో మనకు దొరకిన సదవకాశముల నన్నిటిని ఉపయోగించుకొన గలుగుదుము.

పరమేశ్వరుడు మ. ఘ. వ. ప్రభువు వారిని, రాజకుటుంబమును రక్షించుగాక.

[illegible] వివరాలు
[illegible] 3-౧౦-౦ [illegible]
[illegible]
Vol. 19 — No 15

గోలకొండపత్రిక
Golkonda Patrika

Published on every Monday and Thursday· Hyderabad-Dn.
26—6—1944

గాంధి వైస్రాయిల
ఉత్తర ప్రత్యుత్తరములు

(౫ వ పేజీ తరువాయి)

[illegible] భారతీయులకే [illegible] గొప్పగా [illegible]. నిజముగా వారుభారతీయులు [illegible] భారతీయ ప్రతినిధులు [illegible] భారతీయేతర సభ్యులే [illegible] భారతీయులనే [illegible] భారతీయులు [illegible] ప్రతినిధులై [illegible] భారతీయులు [illegible]

[illegible]

మరణకిరణాలు

[illegible]యందున్న స్వేడిష్ పత్రికా విలేఖరుల వార్తలను బట్టి ప్రస్తుతము ఇంగ్లండుపైజర్మనులు ప్రయోగించుచున్న భూతవిమానములు గనుక విఫలమైనట్లయితే తరువాత విషవాయువులను గాని మరణ కిరణములనుగాని ఉపయోగింతురని తెలియుచున్నది

[illegible]

మీ విశ్వాసపాత్రుడు,
యం. కె. గాంధి

[illegible]

ఇట్లు విశ్వాసపాత్రుడను
వేవెల్

[illegible]

ప్రకటన

గోలకొండపత్రిక ౩-౯-౧౩౫౩ఫ. గురువారమునాటి పత్రికలో ఎవరో వి కృష్ణమూర్తి పేరుతో భాస్కర వఝుల పుల్లయ్య వల్లు రామచంద్రయ్య సాకిన్ గోలుకొండచే భాస్కరవఝుల చంటయ్య వల్లు నర్సయ్యపేర ఈయబడిన ఆమ్ ముఖ్త్యార్ నామా రద్దుచేయబడినట్లు ప్రకటించినది శుద్ధ అబద్ధము. ఇది కేవలము దురభిప్రాయము, మోసముతో చేయబడినది కనుక సమస్తజనులకు, మరియు అధికారులకు తెలియజేయడమేమనగా రిజస్ట్రీచేయబడిన ఆం ముఖ్త్యార్ నామా అమలులో నున్నది ముందు ఉండగలదు వి కృష్ణమూర్తి అను వారి ఖిలాఫ్‌లో ఫౌజ్దారీ. దివానీ కార్రవాయి చేయుదును.

భాస్కరవఝుల పుల్లయ్య
„ చంటయ్య

గోలుకొండ ౪౦ ౯-౧౩౫౩ఫ

హి. హ. వ. నిజాంగారి శంఖుస్థాపన

[illegible] అఖండ [illegible] హైదరాబాదు నగరములో కట్టించి [illegible] భవనాల శంఖుస్థాపనమును హి. హ. వ. నిజాంప్రభువుగారు చేయుచున్నారని, యూ. పీ. వార్త తెలుపుచున్నది. ముందు [illegible] కూడ శ్రీవారు [illegible] వహింతురని అంటున్నారు

... ..

[illegible] సాయంకాలము [illegible] తాలూకా సంఘ కార్యాలయమందు (౧౧)వ ఆంధ్రమహాసభ ఆహ్వాన సంఘ కార్య నిర్వాహక వర్గసమావేశము శ్రీ. [illegible] అధ్యక్షతన [illegible] ఆహ్వాన సంఘ [illegible] శ్రీ. [illegible] స్వామిగారిని [illegible] ఆహ్వాన సంఘము నిర్ణయించింది.

.. ...

మొగాంగు రంగములో జపానీయుల అవస్థలు

[illegible]

మంత్రిసభావిస్తరణ

హి. హ. వ. నిజాంప్రభువుగారు [illegible] నాటి [illegible] అనుకీర్తి కలో నిట్లు సెలవిచ్చినారు.

"[illegible]

రామాయణ విశేషములు

గ్రంథకర్త:- సురవరము ప్రతాపరెడ్డి

[illegible] వెల. ౧-౮-౦ వీ. పీ. [illegible]

గోలకొండ పత్రికాలయములో దొరకును.

ఏనుగ మార్కు నెం. 1 పిండి

10 పౌనుల సీలుగల సంచులలో యున్నవాటిని కొనండి

హైదరాబాదు రోలర్‌ఫ్లోర్‌మిల్లు కంపెనీ లిమిటెడ్

[illegible] రోడ్ — హైదరాబాదు-దక్కన్

Khan and Sons

శుక్రవారము ౩౦-౬-౪౪ నుండి

జగదీశ్ పిచర్స్ వారి

సత్యభామ

తెలుగు భాషలో

తారాగణం: వై. వి. రావు, శ్రీమతి పుష్పవల్లి, అద్దంకి శ్రీరామమూర్తి
స్థానం నరసింహారావు పద్మ ఇంకా ఇతరులు

ప్రతిదినము రెండుఆటలు 6_30 ఘంటలకు రాత్రి 10 ఘంటలకు

అర్గొస్ టాకీస్

టిక్కెట్టువెలలు: [illegible] 0_3_0, గ్యాలరీ 0-5-0, కుర్చీ 0_8 0, సోఫా 1_0-0

[illegible]

[illegible]

ది రాయల్ హోటల్

ఫోన్ నం. 3462 — హైదరాబాదు దక్కన్

Khan and Sons

[illegible] Published by [illegible] Golkonda [illegible] Press [illegible] Hyderabad-Dn. Editor [illegible]